GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 90 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 05-12-2024 | పేజీలు : 3

## భయం వద్దు

### -భూకంపంపై సింగరేణి కార్మికులకు అధికారుల భరోసా



**%టి మీడియా, డిసెంబర్ 4, హైదరాబాద్ :** భూకంపం ధాటికి సింగరేణి గనుల్లో పనిచేసే కార్మికులు భయపడాల్సిన అవసరం లేదని సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ఉదయం 7 గంటల 20 నిమిషాలకు స్వల్ప ప్రకంపనలు వచ్చాయని, రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 5.3గా నమోదైనట్లు పేర్కొన్నారు. భూకంపం తీవ్రతపై హైదరాబాద్ ఎన్జీఆర్ఐ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ములుగు కేంద్రంగా ఈ భూకంపం వచ్చినట్లు వారు వివరించారని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడించారు. ఎన్జీఆర్ఐ అధికారులు భూకంప ప్రభావంపై మరింత అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ ముందు జాగ్రత్తగా ఓపైన్ మైన్స్ , అండర్ గ్రౌండ్ మైన్స్‌లో సూపర్ వైజర్లు, అధికారులు తనిఖీల తరువాతే కార్మికులను గనుల లోనికి అనుమతిస్తామని జీఎం క్లారిటీ ఇచ్చారు.

# ఉలిక్కిపడ్డ తెలుగు రాష్ట్రాలు



- భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3గా
- 20ఏళ్లలో తొలిసారి భారీగా ప్రకంపనలు

**టి మీడియా, డిసెంబర్ 4, హైదరాబాద్ బ్యూరో:**తెలంగాణ-ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం(డిసెంబర్ 4) భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైంది. ములుగు జిల్లాలోని మేడారానికి ఉత్తర దిశలో భూకంప కేంద్రం నమోదైందన్నారు రిటైర్డ్ సైంటిస్ట్ శ్రీనగేష్. భూమి లోపల 40 కి.మీ. దూరంలో భూకంప కేంద్రం నమోదైనట్లు చెప్పారు. తెలంగాణ రీజన్‌లో 5.3 భూకంప తీవ్రత అనేది అరుదు. గతంలో 1969లో భద్రాచలంలో ఇదే తీవ్రతతోభూకంపంసంభవించింది. అటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో కూడా భూకంపం సంభవించింది. ఉదయం 7.20 నుంచి 7.26 గంటల మధ్య భూకంపం వచ్చినట్లు అధికారులు తెలిపారు. తెలుగురాష్ట్రాల్లో పలుచోట్ల భూ ప్రకంపనలు వచ్చాయి. ఉదయం 7.27 నిమిషాలకు వరంగల్, హనుమకొండ, ఖమ్మం, భద్రాద్రి సహా పలుచోట్ల కంపించింది భూమి. ములుగు జిల్లా మేడారం కేంద్రంగా భూకంపం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో 20ఏళ్లలో తొలిసారి భారీగా ప్రకంపనలు వచ్చాయన్నారు శాస్త్రవేత్తలు. భూమి పొరల మధ్య తేడాలుంటే భూకంపాలు వస్తాయన్నారు. గోదావరి బెల్ట్‌లో భూమి పొరల్లో చాలా తేడాలున్నాయని, అందుకే గోదావరి పరివాహకంలో పలుసార్లు ప్రకంపనలు సంభవించాయంటున్నారు %చీ+=×% రిటైర్డ్ సైంటిస్ట్ శ్రీనగేష్. 1969 జూన్ 13న 5.3 తీవ్రతతో తెలంగాణలో భూకంపం వచ్చింది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే ఈ స్థాయిలో భూకంపం సంభవించింది. 1983 మేడ్చల్‌లో 4.5 తీవ్రతతో భూకంపం రాగా.. 2021 జనవరి 26న పులిచింతలలో 4.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై 4తీవ్రతకు పైగా తెలుగు రాష్ట్రాల్లో నమోదైన భూకంపాలు ఇవే అని రిటైర్డ్ సైంటిస్టులు చెప్తున్నారు. భూ ప్రకంపనలకు కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో జనం వణికిపోయారు. పలుచోట్ల ఇంటి గోడలు పడిపోయాయి. సిమెంట్ ఇటుకలతో కట్టిన గోడ కూలిపోయింది. 30 సెకన్లకు పైగా వచ్చిన భూకంప తీవ్రత సీసీ కెమెరాలో రికార్డు అయింది. ఖమ్మం నగరంలోని రైతు బజార్ ఏరియాలో భూ ప్రకంపనలతో ఇంటిపై రేకులకు పగుళ్లు ఇచ్చాయి. పలు షాపుల్లో ఉన్న వస్తువులు కిందపడి చెల్లాచెదురయ్యాయి. ఇంటిబయట పెట్టిన బైక్ కూడ కదిలిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. మంచిర్యాల, చెన్నూర్ , జైపూర్ మండలాల్లో కంపించింది భూమి. వరంగల్ జిల్లాలో భూ ప్రకంపనలు రావడంతో ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు పరుగులు తీశారు. ఉదయం 7.27 నిమిషాల నుంచి 7.45 వరకూ భూమి ఊగినట్లు అనిపించింది. అటు జనగామ జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో స్వల్పంగా కంపించింది భూమి. 5 నుంచి 10 సెకండ్ల పాటు భూమి కంపించిందని చెబుతున్నారు ప్రజలు. భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. ఉదయాన్ని దుకాణాల్లో ఉన్నవారు సైతం భయంతో వణికిపోయారు. సింగరేణి కోల్ బెల్ట్‌కు దగ్గరగా భూకంప కేంద్రం ఉంది. భద్రాద్రి జిల్లాలో ఎక్కువగా ప్రకంపనలు వచ్చాయి. కోల్‌బెల్ట్ దగ్గర ఉండడంతో ప్రజలు భయపడ్డారు. కోల్ బెల్ట్ ఏరియాలో ఇంత పెద్ద తీవ్రతతో భూ కంపం రావడం ఇదే తొలిసారి. అటు ఆదిలాబాద్ జిల్లాలో ఉదయం 7.27 నిమిషాలకు భూ ప్రకంపనలు వచ్చాయి. దీంతో ఇళ్ల లో నుంచి బయటకు వచ్చారు జనాలు. కాసేపు ఏం అర్థం కాక భయపడిపోయారుఇక హైదరాబాద్ మహానగరంతోపాటు రంగారెడ్డి జిల్లాలో భూమి కంపించింది.





బంజారాహిల్స్, జూబ్లిహిల్స్‌లో భూమి 2 సెకన్లపాటు స్వల్పంగా కంపించింది. హైదరాబాద్ జోన్2 పరిధిలో ఉంది. అందులోను తక్కువ భూ కంపాలు వచ్చే జోన్‌లో ఉన్నప్పటికీ భూ ప్రకంపనలు రావడం చర్చనీయాంశమైంది. అటు ఏపీలోనూ పలు చోట్ల భూమి కంపించింది. విజయవాడ, విశాఖ, ఏలూరు, జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, గుడివాడ, మంగళగిరిలో భూ ప్రకంపనలు కనిపించాయి. కొన్ని సెకన్లపాటు భూమి కంపించడంతో.. ప్రజలు వణికిపోయారు. నందిగామలో 4సెకన్ల పాటు, గుడివాడలో రెండు సెకన్లపాటు భూమి కంపించినట్లు స్థానికులు చెబుతున్నారుఎన్టీఆర్ జిల్లాలో భూకంపం ప్రజలను భయాందోళనలకు గురి చేసింది. విజయవాడ, జగ్గయ్యపేట, తిరువూరులో పలు సెకన్లపాటు భూ ప్రకంపనలు వచ్చాయి. జగ్గయ్యపేట, పరిసర గ్రామాల్లో సైతం భూమి కంపించింది. నందిగామలో 7సెకన్ల పాటు కనిపించింది.

## మహారాష్ట్ర కొత్త సీఎంగా

# దేవేంద్ర ఫఢ్నవీస్

- నేడు సీఎంగా ప్రమాణ స్వీకారం
- ఏక్‌నాథ్‌షిండే, అజిత్‌పవార్‌కు కీలక పదవులు..?




**టి మీడియా, డిసెంబర్ 4, ముంబై:**మహారాష్ట్ర కొత్త సీఎం క్లారిటీ వచ్చేసింది. కొత్త ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యతలు చేపట్టనున్నారు. భారతీయ జనతా పార్టీ కోర్ కమిటీ సమావేశంలో ఆయన పేరును ఆమోదించారు. గురువారం(డిసెంబర్ 5) ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈమేరకు మహారాష్ట్ర బీజేపీ చీఫ్ అధికారికంగా ప్రకటించారు. దీంతో మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ రెండోసారి పదవి బాధ్యతలు చేపట్టబోతున్నారు. గత 11 రోజులుగా సాగుతున్న మహాయుతి హైవోల్టేజీ డ్రామా ఎట్టకేలకు ముగిసింది. దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి పదవికి ఎట్టకేలకు మార్గం సుగమం అయింది. పార్టీ కోర్ కమిటీ సమావేశంలో దేవేంద్ర ఫడ్నవీస్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తేలిపోయింది.

మిగతా 3లో..

# నేడు మేడారం.. నాడు లాతూర్

- వైపరీత్యానికి ముందు పరోక్ష సంకేతాలు
- మేడారం భూకంపానికి ముందు..?








**టీ మీడియా ,డిసెంబర్ 4 ,హైదరాబాద్ బ్యూరో:** ప్రకృతి వైపరీత్యాల్లో తుఫాన్లు, వర్షాలు, వరదలు, హిమపాతం సహా అనేక రకాల వాతావరణ పరిస్థితులు సహా అగ్నిపర్వతాల విస్ఫోటనం వంటి భౌగోళిక అంశాలపై కూడా కాస్తో, కూస్తో ముందుగానే గుర్తించి ప్రజల్ని అప్రమత్తం చేసే అవకాశం ఉంది. కానీ భూకంపాలను ముందుగానే గుర్తించి అప్రమత్తం చేసే వ్యవస్థ భూగోళం మీద ఎక్కడా లేదు. గత శతాబ్దకాలంలో ప్రపంచవ్యాప్తంగా నమోదైన భూకంపాలు, భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి భూకంపాలు ఎక్కువగా సంభవించడానికి ఆస్కారమున్న ప్రాంతాలను మాత్రం గుర్తించవచ్చు. వాటినే మనం వాడుక భాషలో సీస్మిక్ జోన్లుగా వ్యవహరిస్తుంటారు. జోన్-1లో భూకంపాలు సంభవించే ఆస్కారం చాలా తక్కువగా ఉంటుంది. జోన్-4, జోన్-5లో భూకంపాలు సంభవించడానికి ఆస్కారమూ ఎక్కువే. వాటి కారణంగా జరిగే నష్టమూ ఎక్కువే ఉంటుంది. భారత ఉపఖండంలో గమనిస్తే హిమాలయ పర్వతాలున్న ప్రాంతాలు జోన్-5లో ఉంటాయి. 2015లో నేపాల్‌లో సంభవించిన భారీ భూకంపం సృష్టించిన విధ్వంసం ఇప్పటికీ ఉపఖండంలోని ప్రజల కళ్లల్లో మెదులుతూనే ఉంటుంది. జోన్-5లో నేపాల్, భూటాన్, చైనా(టిబెట్ ప్రాంతం), పాకిస్తాన్ -

మిగతా 3లో..







# పెద్దపల్లి కి సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు

- రు 1000 కోట్ల అభివృద్ధి పనులు శంకుస్థాపన
- 9 వేల మందికి నియామక పత్రాలు

**టీ మీడియా,డిసెంబర్ 4,పెద్దపల్లి బ్యూరో :**
పెద్దపల్లి జిల్లా పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,సీఎం రేవంత్ రెడ్డి, వరాల జల్లు కురిపించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువ వికాసం విజయో త్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హాజరయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. రూ.1000కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. యువ వికాస సభను జ్యోతి ప్రచురణ చేసి ప్రారంభించారు. అనంతరం 9వేల మంది నిరుద్యోగులకు నియామ కపు పాత్రలు అందించే కార్యక్రమంలో పదిమంది నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించారు. స్కిల్ యూనివర్సిటీ కోసం ఏడు కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. ముఖ్య మంత్రి బహిరంగ సభకు జిల్లా నుండి లక్ష మందికి పైగా జనం తరలివచ్చారు. సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది.

**వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

జిల్లా పరిధిలో చేపట్టే రూ.1000 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. 82 కోట్ల రూపాయలతో నిర్మించే పెద్దపల్లి బైపాస్ రోడ్డు, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు, జిల్లా కేంద్రంలో రూ.5 కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణం భవన నిర్మాణంతోపాటు..

రామగుండం నియోజక వర్గంలో రూ. 60 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు, మంథనిలో ఆర్అండ్‌బీ పెండింగ్ రోడ్ల పూర్తికి, రూ. 10 కోట్లతో అంతర్గాంలో, మంథని గంగపురిలో, పోతారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టషన్ల నిర్మాణ పనులకు, అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో బండ్లవాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రారంభించారు.

జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపా లిటీల పరిధిలో రూ. 51కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, ఓదెల మండలంరూపునారాయణపేట వద్ద మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ. 80 కోట్లతో చేపట్టే పనుల తో పాటు...కాల్వశ్రీరాంపూర్ నుంచి మొట్లపల్లి రూ.25కోట్లతో, పీడబ్ల్యు రోడ్ నుంచి ఎల్లంపల్లి వరకు రూ.7 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు, రూ.6 కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు వరకు రహదారి విస్తరణ, రూ.5 కోట్లతో హుస్సేన్ మియా వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి, రూ. 12 కోట్లతో సుగ్లాంపల్లి నుంచి ధూళికట్ట వరకు రహదారి విస్తరణ పనులకు, రామగుండంలో రూ. 60 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

మంథనిలో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి, మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులను ప్రారంభిం చారు. 2.45 కోట్ల రూపాయలతో నిర్మించే గుంజపడుగులో 30 పడకల ఆస్పత్రికి, పెద్దపల్లి 50 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులను ప్రారంభిం చారు.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి, ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. 9 వేల మందికి నియామక పత్రాలుయువజన వికాస విజయోత్సవ సభలో 9వేల మంది నిరుద్యోగులకు నియామకపు పత్రాలు సీఎం అందించనున్నారు. 500మందికి సింగరేణి ఉద్యోగాల నియామకాలు, గ్రూప్- 4, ఇతర ఉద్యోగాలు దాదాపు 8500 మందికి ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారు. 4 పోలీస్ స్టేషన్లు, ఆర్టీసీ డిపో మంజూరు. జిల్లా పర్యట నకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు పోలీస్ స్టేషన్లో తో పాటు పెద్దపల్లికి ఆర్టీసీ డిపో మంజూరు చేశారు.

జిల్లా కేంద్రంగా ఏర్పడిన పెద్దపల్లిలో ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్ల తో పాటు నూతనంగా పెద్దపల్లి రూరల్, ఎలిగేడు పోలీస్ స్టేషన్లను మంజూరు చేశామని, జీవో సైతం విడుదల చేశామన్నారు.

## గోల్డెన్ టెంపుల్ దగ్గర

# కాల్పుల కలకలం

### -మాజీ డిప్యూటీ సీఎంపై హత్యాయత్నం



**టి మీడియా, డిసెంబర్ 4, అమృత్‌సర్:**పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీదళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై దాడి జరిగింది. అయితే ఈ దాడి నుంచి తృటిలో తప్పించుకున్నారు. అమృత్‌సర్‌లోని గోల్డెన్ టెంపుల్ వెలుపల సుఖ్‌బీర్ బాదల్ గార్డుగా పనిచేస్తున్నారు. ఈ సమయంలో ఒక్కసారిగా దూసుకువచ్చిన ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. బాదల్ మతపరమైన శిక్షను అనుభవిస్తున్నారు. ఈ క్రమంలోనే స్వర్ణ దేవాలయం ప్రవేశ ద్వారం వద్ద సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ఉండగా, ఆ వ్యక్తి అకస్మాత్తుగా కాల్పులు జరిపాడు. అయితే, అక్కడున్న వ్యక్తులు ఆ వ్యక్తిని పట్టుకున్నారు. ఈ కాల్పుల ఘటన ఉదయం 9.30 గంటల ప్రాంతంలో జరిగింది. కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు గుర్తించారు. దాల్ ఖల్సా కార్యకర్త నారాయణ్ సింగ్ చౌరా అనే వ్యక్తి సుఖ్‌బీర్‌పై పిస్టల్‌తో కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. దాడి చేసేందుకు అతను తనప్యాంట్‌లోనిపిస్టల్‌నుబయటకుతీయడానికిప్రయత్నించినప్పుడు, ఒక వ్యక్తి అతనిపై దాడి చేసి పట్టుకున్నాడు. దీంతో బుల్లెట్ అకాలీదళ్ నాయకుడికి తగిలింది. నిందితుడు ఖలిస్తాన్ మద్దతుదారుగా అనుమానిస్తున్నారు. ఆత్మ త్యాగం కేసుల విషయంలో సుఖ్‌బీర్ బాదల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. గత రెండు రోజులుగా స్వర్ణ దేవాలయం వస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో అదును చూసి దాడికి పాల్పడ్డట్లు తెలుస్తోంది. పంజాబ్ మాజీ డిప్యూటీ సీఎం సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌కు ఇటీవల "అకల్ తఖ్త్" సంస్థ మతపరమైన శిక్ష విధించిన నేపథ్యంలో ఆయన అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయానికి వెళ్లారు. అక్కడ సేవాదార్‌గా సేవలు చేస్తున్నారు. వంటపాత్రలు శుభ్రం చేయాలని, చెప్పులు తుడవాలని "అకల్ తఖ్త్ " ఆదేశించిన నేపథ్యంలో ఆయన ఆ శిక్షను పాటిస్తున్నారు. మంగళవారం కూడా ఆయన స్వర్ణ దేవాలయానికి వెళ్లారు.. ఇవాళ రెండో రోజు సేవ కోసం వెళ్లిన టైమ్‌లో ఆయనపై కాల్పులకు ఓ వ్యక్తి ప్రయత్నించాడు. వెంటనే అతన్ని అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. అకల్ తఖ్త్ " అనేది సిక్కుల అత్యున్నత సంస్థ.. ఆ సంస్థ సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఇలా స్వర్ణ దేవాలయంలో పనిచేయాలని ఆదేశించింది. పలు సిక్కు ఆలయాల్లో కూడా క్లీనింగ్ చేయాలని అకల్ తఖ్త్ ఆదేశించింది. దానికోసమే ఆయన గోల్డెన్ టెంపుల్‌కి వచ్చారు. 2015లో డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్‌రహీమ్‌కు మేలు చేసేలా సుఖ్‌బిర్ వ్యవహరించారని అకల్ తఖ్త్ ఆగ్రహం వ్యక్తం చేసి ఆయనకు శిక్ష వేసింది. ఆ శిక్షలో భాగంగా ఇవాళ రెండో రోజు స్వర్ణ దేవాలయానికి వెళ్లినప్పుడు ఆయనపై కాల్పులకు ఓ వ్యక్తి ప్రయత్నించాడు..

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్

## -తెలంగాణ ప్రభుత్వం మరో విజయం



**టీ మీడియా ,డిసెంబర్ 4 ,హైదరాబాద్ బ్యూరో:**తెలంగాణ ప్రభుత్వం మరో విజయం సాధించింది. ప్రపంచ టెక్నాలజీ దిగ్గజం గూగుల్, హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ స్థాపనకు అంగీకరించింది. ఇది భారత్‌లో తొలి సెంటర్‌గా, ఏషియా పసిఫిక్‌లో రెండవదిగా, ప్రపంచవ్యాప్తంగా ఐదవదిగా గుర్తింపు పొందనుంది. గూగుల్ఎల్ ఎల్ సి, తెలంగాణ ప్రభుత్వం మధ్య బుధవారం ఈ కీలక ఒప్పందం కుదిరింది. గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ హైదరాబాద్‌ను గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ హబ్‌గా తీర్చిదిద్దనుంది. గూగుల్ సెంటర్ సైబర్ భద్రత, ఆన్‌లైన్ సేఫ్టీ ఉత్పత్తుల రూపకల్పనపై ఫోకస్ చేయనుంది . అధునాతన పరిశోధనలతో పాటు ఎఐ ఆధారిత భద్రతా పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది.సీఎం రేవంత్ రెడ్డి, ఐటి మంత్రి డి శ్రీధర్ బాబు అమెరికాలోని గూగుల్ ప్రధాన కార్యాలయానికి ఆగస్టు 2024లో చేసిన పర్యటన తర్వాత ఈ ఒప్పందానికి నాంది పలికారు. ఈ సెంటర్ స్థాపన కోసం భారత్‌లో వివిధ రాష్ట్రాలు గట్టి పోటీ పడగా, తెలంగాణ ప్రభుత్వం వైపే గూగుల్ మొగ్గు చూపింది


### ప్రత్యేకతలివే..

ఇది కటింగ్ ఎడ్జ్ సైబర్ భద్రతా పరిష్కారాలకు గ్లోబల్ స్థాయిలో మార్గదర్శకంగా ఉంటుంది. అంతర్జాతీయ నిపుణులతో కలిసి భారత డిజిటల్ భద్రత సామర్థ్యాలను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఈ సెంటర్ స్థానికంగా వేలకొద్దీ ఉద్యోగాలు కల్పించడమే కాక, హైదరాబాద్‌ను సైబర్ భద్రతా టెక్నాలజీ మెట్రోగా తీర్చిదిద్దుతుంది.

గూగుల్ హైదరాబాద్‌నుఈ సెంటర్ స్థాపన కోసం ఎన్నుకున్నందుకు గర్విస్తున్నాము అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇది హైదరాబాద్ సైబర్ భద్రతలో గ్లోబల్ హబ్‌గా మారడానికి మరో ముందడుగు అని సీఎం పేర్కొన్నారు. గూగుల్ సిఐఓ రాయల్ హాన్సెన్ మాట్లాడుతూ, హైదరాబాద్ గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ కేంద్రంగా ఎదగగలదు. ఈ భాగస్వామ్యం ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్ సైబర్ భద్రతా అవసరాలను తీర్చగలదు అని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు గూగుల్ క్లౌడ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, స్మార్ట్ సిటీల అభివృద్ధి, ఏఐ, సైబర్ సెక్యూరిటీ శిక్షణ కేంద్రాలపై కూడా చర్చలు కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ ముందడుగు రాష్ట్రాన్ని సైబర్ భద్రతలో గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టడానికి దోహదం చేస్తుందని ఐటి శాఖ అభిప్రాయపడింది.

# లక్ష చెట్లు నేలకూలిన చోటే మళ్లీ భూకంపం..

## -సరిగ్గా నాలుగు నెలల్లో



**టి మీడియా, డిసెంబర్ 4, హైదరాబాద్ బ్యూరో:**తెలంగాణలో బుధవారం (4 డిసెంబర్ 2024) తెల్లవారుజామున బలమైన భూకంపం సంభవించింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకారం, తెలంగాణలోని ములుగు జిల్లాలో 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీని ప్రకంపనలు హైదరాబాద్ వరకు కూడా కనిపించాయి. అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ప్రకంపనల ప్రభావం కనిపించింది. ఉదయం 7:27 గంటలకు భూకంపం సంభవించింది. దీని కేంద్రం భూమి నుండి 40 కిలోమీటర్ల లోతులో ఉంది.

### మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లో ప్రకంపనలు

ఈ భూకంపం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా సంభవించింది. ప్రస్తుతం, ఈ బలమైన భూకంపం కారణంగా ఎటువంటి ప్రాణనష్టం లేదా పెద్ద నష్టం జరిగినట్లు ఎటువంటి సమాచారం వెలుగులోకి రాలేదు. అధికారులు పరిస్థితిని అంచనా వేస్తున్నారు, నిపుణులు భూకంపాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రద్దీగా ఉండే లేదా సురక్షితంగా లేని భవనాలకు దూరంగా ఉండాలని స్థానికులకు సూచించారు.భూకంపం తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకునేందుకు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కొంత సేపు భూమి కంపించిందని స్థానికులు చెబుతున్నారు. షాక్‌కు గురై కుర్చీలపై కూర్చున్న పలువురు కింద పడిపోయారు. ములుగు జిల్లా మేడారం ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు సమాచారం. మేడారంలో 4 సెప్టెంబర్ 2024న సుమారు లక్ష చెట్లు నేలకూలాయి. ఇప్పుడు సరిగ్గా నాలుగు నెలల తర్వాత అదే ప్రాంతంలో భూకంపం సంభవించింది.

# మృత్యురాలి కటుంబానికి ఆర్థిక సహాయం

## ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్



**టీ మీడియా, డిసెంబర్ 4, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం, చిట్యాల గ్రామానికి చెందిన చింతకుంట బాలపీరమ్మ మంగళవారం మృతి చెందారు. ఇట్టి విషయాన్నీ గ్రామ యువకులు జి..వెంకటేష్, జి. రమేష్, అర్. మధు, రాజు,శ్రీను, భరత్, తిరుపతి గ్రామస్తులు వనపర్తి జిల్లా యువనాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ కి తెలియపర్చగా వెంటనే స్పందించిన సాయి యాదవ్ మృత్యురాలి కుటుంబానికి 5,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

# వ్యక్తిగతంగా విమర్శిస్తే తీవ్రపరిణామాలు

## -కొమ్ము చెన్నకేశవులు మాదిగ



**టీ మీడియా, డిసెంబర్ 4, వనపర్తి బ్యూరో :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ను వ్యక్తిగతంగా విమర్శిస్తున్న వర్గీకరణ వ్యతిరేకులారా ఖబర్దార్ తీరు మార్చుకోక పోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వనపర్తి జిల్లా కమిటీ పక్షాన ఎమ్మార్పీఎస్ , ఎంఎస్ఎఫ్ కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మంద నరసింహ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు మాదిగలు హెచ్చరించారు.వనపర్తి జిల్లా కేంద్రంలో కర్రెమ్మ గుడి దగ్గర అంబేద్కర్ యువజన సంఘం భవనంలో ఏర్పాటు చేసిన గంధం గట్టయ్య మాదిగ , ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన యోధుడు మందకృష్ణ మాదిగ ను వర్గీకరణను వ్యతిరేకించే స్వార్థపరులైన కొందరు మాల మనువాదులు రిజర్వేషన్ల దోపిడీకి మరిగి 58 కులాల వాటాను ఒక్క కులమే గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తూ వ్యక్తిగతంగా మందకృష్ణ మాదిగ ను విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రులు, సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం, ముఖ్యమంత్రులు,వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా,కుల,విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్య వాదులందరూ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న విషయం తెలిసి కూడా స్వార్థ బుద్ధితో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడం కోసమే స్వలాభం కోసం పరేడ్ గ్రౌండ్లో మాలల సభను నిర్వహించారని అన్నారు.మందకృష్ణ మాదిగ మీద ఇలాగే అవాకులు , చవాకులు పేలితే వ్యక్తిగతంగా విమర్శిస్తే జరగబోయే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మొలకలపల్లి పరశు రాముడు,ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పెరుమల్ల రామకృష్ణ , ఎమ్మార్పీఎస్ పానగల్ మండలం అధ్యక్షులుఎర్రమన్న బాలరాజు,ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు మాదిగతదితరులు పాల్గొన్నారు .

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపును ఏ శక్తి ఆపలేదు

## -బిజెపి నాయకులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి, పురుషోత్తం రెడ్డి



**టీ మీడియా, డిసెంబర్ 4, వనపర్తి బ్యూరో :** వనపర్తి రూరల్ మండలం చందాపూర్ గ్రామంలో బిజెపి జిల్లా పార్టీ ఆదేశానుసారం బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని మూడు పోలింగ్ బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చిన్న నరసింహ, వారాల రాఘవేందర్, పోలిముని శివ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆచరణకు సాధ్యం కానీ 6 మోసాలు 66 అబద్ధాల పేరిట అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందని గత పార్లమెంటు ఎన్నికల్లో వనపర్తి నియోజక వర్గంలో 63 వేల ఓట్లు సాధించడం కాంగ్రెస్ పార్టీకి సరైనబీజేపీ యే సరైన ప్రత్యామ్నాయం అని ప్రజలు గుర్తించారని ఆ దిశగా వనపర్తి నియోజక వర్గంలో రాష్ట్రంలోని మొదటి 10 స్థానాలలో నిలిచి 32 వేల సభ్యత్వాలు చేయడం జరిగిందని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ప్రతి ఊరి గ్రామపంచాయతీపై ఎగిరే విధంగా కార్యకర్తలతో కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికారులు,వనపర్తి మండలం ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు ,రాజశేఖర్, ఎల్లా స్వామి, రామకృష్ణ, శివ ,డాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ యూనియన్ బిల్డింగ్ కూల్చివేత

## -ఆగ్రహం వ్యక్తం చేసిన ఉపాధ్యాయ సంఘాలు



**టీ మీడియా, నవంబర్ 4 ,ఆత్మకూరు** :వనపర్తి జిల్లా ఆత్మకూర్ లో లక్షల విలువైన స్థలాన్ని గుట్టు చప్పుడు కాకుండ రిజిస్ట్రేషన్ చేశారు. ఉపాధ్యాయ సంఘ భవనం ను రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకుడు పర్వతాలు అనే వ్యక్తి షాద్నగర్ కి చెందిన పుట్ట శేఖర్ కు రహస్యంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని , రూ.50 లక్షలకు కొనుగోలు చేసేందుకు ఓ స్థానిక డాక్టర్ సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం. అక్రమంగా రిజిస్ట్రేషన్ ను క్యాన్సల్ చేయాలని, స్థానిక టీచర్స్ యూనియన్ కోరుతున్నాయి. రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తిని, రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, యూనియన్ బిల్డింగ్ కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ సంఘా మండల అధ్యక్షుడు బాలస్వామి.




# ఆ రోడ్డుపై వాహనం నడపాలంటే హడల్

## -నరకంగా మారిన ప్రయాణం

**టీ మీడియా ,డిసెంబర్ 4 ,హైదరాబాద్ బ్యూరో:** ఆ రహదారిపై వాహనం నడపాలంటేనే హడల్. చిన్న రోడ్డు.. పెరిగిన వాహనాలు.. వేగంగా వెళ్ళాలని చూసినా.. ఓవర్ టేక్ చేయాలని ప్రయత్నించిన అంతే సంగతి. నిత్యం ఆ రోడ్డుపై రక్తం పారుతోంది. రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. ఈ రోడ్డుపై ప్రమాదాలకు కారణమేంటి ? ఆ రహదారిపై వాహనం నడపడం ఎందుకంత కష్టం ? లాంటి వివరాలు తెలియాలంటే ఈ స్టోరీలోకి వెళ్లాల్సిందే..హైదరాబాద్ నుంచి కర్ణాటక వెళ్ళే మార్గం.. మన్నెగూడ నుంచి బీజాపూర్ వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యాయి. పోలీస్ అకాడమీ నుంచి మన్నేగూడా వరకు 45 కిలోమీటర్లు. చాలా రోజులుగా రోడ్ వైడనింగ్ వర్క్ పెండింగ్ లో ఉంది. రోడ్డుకు అటు ఇటుగా ఉన్న చెట్లను నరకవద్దని గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు కొనసాగింది. ఈ కారణంగా రోడ్డు విస్తరణ పనులు ఆగిపోయాయి. దీంతో హైదరాబాద్ పోలీస్ అకాడమి నుంచి మన్నెగూడ వెళ్లేవరకు ఇరుకు రోడ్డులో డ్రైవింగ్ చేయడం వాహనదారులకు నరకంగా మారింది. ఈ మాత్రం ఏమరుపాటుగా ఉన్న రోడ్డు ప్రమాదం జరగడం ఖాయం.

### ఒకరు కాదు.. ఇద్దరు కాదు..

గత వారం రోజుల వ్యవధిలో ఆరుగురు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. రోడ్డు విస్తరణ పనులు చేయాలని చాలా రోజులుగా స్థానికులు డిమండ్లు చేస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శలున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని చెవెల్లలో అన్ని పార్టీల నేతలు ఆందోళనకు దిగారు. ఇకనైనా రోడ్డు విస్తరణ పనులకు మోక్షం లభిస్తుందా ? లేదా ? అన్నది చూడాలి. అప్పా జంక్షన్ నుంచి చేవెళ్ల మండలం మన్నెగూడ వరకుఎన్ హెచ్ -163 4-లైన్ల రహదారి 2017 సంవత్సరంలో మంజూరైంది అని చేవెళ్ల ఆర్.డి.ఓ చంద్రకళ తెలిపారు.నాలుగు లైన్ల రహదారి కోసం 20 గ్రామాల్లో 337 ఎకరాల భూమి కోసం భూసేకరణ పూర్తయిందని..ఇప్పటికే పట్టాదార్లు,రైతులకు రూ. 135 కోట్లు చెల్లించారు అధికారులు. కానీ పర్యావరణ వేత్త కు సంబంధించిన ఓ వ్యక్తి 2021 లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో పిటిషన్ దాఖలు చేశాడు. దీంతో రోడ్ విస్తరణ పనులపై ఎన్జిటి స్టే ఇచ్చింది. ఎన్జిటి ఈ కేసును 2021లో క్లియర్ చేసింది. మళ్లీ మరోసారి అదే వ్యక్తి 2024లో రోడ్డు విస్తరణ పనులపై ఎన్ జి టి లో స్టే తీసుకొచ్చారు.ఈ కారణంతోనే రోడ్డు విస్తరణ పనులు ఆలస్యం అవుతూ వస్తున్నాయి అని ఆర్డీవో తెలిపారు. ఈనెల 16వ తేదీన ఎన్జీటీలో ఈ పిటిషన్ పై విచారణ ఉంది. ఈ నెలలో ఎన్జీటీ కేసు ముగించి రోడ్డు విస్తరణ పనులు చేపడతామని ప్రభుత్వం నుంచి ఏ సమస్య లేదు కాగా టెంపరరీగా రోడ్డు పనులు చేస్తున్నాము అని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ తెలిపారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి



**టీ మీడియా, డిసెంబర్ 4, వనపర్తి బ్యూరో :** రేవల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తుడి మేగారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని వారికి అందించే భోజనాలు నాణ్యవంతంగా ఉండాలని అధ్యాపకులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈమధ్య కొందరు ప్రతిపక్ష నాయకులు చేసిన కుట్రలో భాగంగా పలు వసతిగృహాలలో భోజనం వికటించి విద్యార్థులు అవస్థలకు గురైన సంగతి మనకు విధితమే.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వసతి గృహాలలో ప్రతినిత్యం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పర్యవేక్షిస్తూనే ఉన్నారని ఎక్కడ ఎలాంటి విధమైన సమస్యలను గుర్తించలేదని కొందరు నాయకులు చేసే విషపూరిత ప్రచారం వల్ల విద్యార్థులు ఆందోళనలకు గురికా కూడదని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన చాలాసేపు విద్యార్థులతో మాట్లాడారు, విద్యార్థుల సైతం ఎంతో ఉత్సాహంగా ఎమ్మెల్యేతో సరదాగా గడిపారు.

# పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, డిసెంబర్ 4, వనపర్తి బ్యూరో :** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ముందుగా సూపర్ వైజర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం కలెక్టర్ రేవల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలతో పాటు, తల్పునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రం, ను ఆకస్మికంగా సందర్శించారు. కేజీబీవీలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదిని తనిఖీ చేసిన కలెక్టర్ రిజిస్టర్లను పరిశీలించారు. స్టాక్ వచ్చినప్పుడు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని చెప్పారు. విద్యార్థుల సమక్షంలోనే స్టాక్ ను దించుకోవాలని సూచించారు. వంట సామాగ్రి కి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరి డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ముందుగా సూపర్ వైజర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఒకవేళ ఆహారం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్ళీ వండి విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. తల్పునూరు జెడ్పి పాఠశాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తలుపులు, కిటికీలు, గేట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు తెచ్చిన ధాన్యంకు నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పీపీసీ కి ధాన్యం తెచ్చిన తర్వాత రిజిస్టర్ లలో ఎంట్రీ చేయాలని, తూకం వేసిన తర్వాత తప్పకుండా ట్యాబ్ ఎంట్రీ కూడా చేయాలని సూచించారు. మండలంలోని ప్రతి సెంటర్లో కూడా ఇదే విధంగా అన్ని రిజిస్టర్లు మెయింటైన్ చేయడంతో పాటు తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లను కూడా అందుబాటులో ఉంచాలని ఏపీఎంకు సూచించారు.జెడ్పి సీఈవో యాదయ్య, డిపిఆర్ఓ సీతారాం, రేవల్లి తహసిల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీవో నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నాటక కళను కాపాడుకోవాలి



**టీ మీడియా, డిసెంబర్ 4, వనపర్తి బ్యూరో :** రంగస్థల నాటక కళలను కాపాడుకోవాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.తెలంగాణ నాటక సమాజాల సమైఖ్య వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎన్నికైన యల్. ఉమామహేశ్ ను సాహితీ కళా వేదిక ద్వారా ఆయన ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఒకనాడు రంగస్థల కళలకు చాలా ఆదరణ ఉండేదని నేడు సినిమా, టి.వి ల రాకతో మరుగున పడిపోయే స్థితికి చేరుకోవడం బాధగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రంగస్థల నటుడిగా ఉమామహేశ్ గత యాభై ఏళ్లుగా తన వంతు కృషి చేస్తున్నారని,జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం శుభ పరిణామమని కొనియాడారు.శాలువా పూలమాలలతో ఆయనను ఘనంగా సత్కరించారు.ఈనాటి కార్యక్రమంలో వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్,సర్వారెడ్డి సితార వెంకటేశ్వర్లు, బాల్ రాం, విజయ్,వెంకటయ్య, మౌలాజి రావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గెలిచి ఏడాది హామీలు అమలు విపలం

## -బీజేపీ బైక్ ర్యాలీ



**టీ మీడియా ,డిసెంబర్ 4 ,మక్తల్:** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో బీజేపీ పార్టీ అధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ పుర విధుల గుండా నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా లో బీజేపీ రాష్ట నాయకులు నాగురావు నమాజీ మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల విపాలమైందాన్ని గత సార్వత్రిక ఎన్నికల్లో వంద రోజుల్లో అమలు చస్తామని చెప్పిన ఏ ఒక్కటి పూర్తి అమలు పర్చలేదు ఏది సరిగా అమలు చేయకుండా సంబరాలు చేసుకోవడం విడ్డూరమని రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి 15 వేల రూపాయలు కళ్యాణ లక్ష్మికి తులం బంగారం మహిళలకు 2500 ల రూపాయలు భృతి ఎమైంది అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారీంటీలు పజలకు అమలు చేయాలి అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీ పగడాకుల శ్రీనివాసులు గారు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ భాస్కర్ , ప్రసన్న బలరాంరెడ్డి గారు, కర్నేస్వామి , సంకారోల్ల రవికుమార్ గారు,ఓబులాపూర్ నారాయణ , జయానంద్ రెడ్డి, విద్యాసాగర్ గారు,రాజశేఖర్ రెడ్డి , రాంమాధవ్ గారు,లక్ష్మికాంత్ రెడ్డి గారు,కనకరాజు ,మల్లేష్ , అంజి ముదిరాజు,మనోహర్ ,జగన్నాథం ,మిలిటరీ హన్మంత్ గారు బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై వైసీపీ పోరుబాట

## -కార్యాచరణ ప్రకటించిన వైఎస్ జగన్




**టీ మీడియా ,డిసెంబర్ 4 ,తాడేపల్లి:**సూపర్-6 హామీలు అమలు చేయలేదు.. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత విపరీతంగా ఉందని పోరుబాటకు సిద్ధమవ్వాలని వైసీపీ పార్టీ శ్రేణులకు మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.. ఏపీలో పాలనపై అందరూ అసంతృప్తితో ఉన్నారని.. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందంటూ కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు సంధించారు.. బుధవారం తాడేపల్లిలోని తన కార్యాయలంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రదాన కార్యదర్శులు, రీజినల్ కోఆర్డినేటర్లతో వైసీపీ చీఫ్ జగన్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో హామీలు అమలు చేయలేదని.. విచ్చలవిడిగా అవినీతి జరుగుతోందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజల తరపున గళం విప్పాల్సిన సమయం వచ్చిందంటూ పేర్కొన్నారు. వైసీపీ పోరుబాటలో జిల్లా అధ్యక్షులు క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.. మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఆందోళనలపై కార్యాచరణను చేపట్టినట్లు వైఎస్ జగన్ వివరించారు.కీలక అంశాలపై వైసీపీ శ్రేణులు గళం విప్పాల్సిన సమయం వచ్చిందని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోరుబాట కార్యచరణను ప్రకటించారు.. రైతుల సమస్యలు, కరెంటు ఛార్జీలు, ఫీజు రియింబర్స్‌మెంట్‌పై పోరుబాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు..డిసెంబర్ 11వ తేదీన: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ర్యాలీలు, కలెక్టర్లకు వినతి పత్రం సమర్పించాలని కేడర్ కు సూచించారు. రూ.20 వేల పెట్టుబడి సహాయం, ధాన్యానికి మద్దతు ధర, ఉచిత పంటల భీమా పునరుద్ధరణ తదితర అంశాలపై గళమెత్తనున్నట్లు తెలిపారు.డిసెంబర్ 27వ తేదీన: పెంచిన కరెంటు ఛార్జీలపై ఆందోళన నిర్వహించాలన్నారు.. ఎస్ఈ కార్యాలయాలు,సీఎండీ కార్యాలయాలకు ప్రజలతో కలిసి వెళ్లి వినతి పత్రాలు అందించనున్నట్లు తెలిపారు.జనవరి 3వ తేదీన: ఫీజు రీయంబర్స్‌మెంట్ అంశంపై పోరుబాట నిర్వహించనున్నట్లు తెలిపారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలంటూ.. విద్యార్థులతో కలిసి జనవరి 3న కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లి వినతిపత్రం అందించనున్నట్లు వైఎస్ జగన్ కార్యచరణను ప్రకటించారు.

